శ్రీవారి ఆలయ బంగారు తాపడం పనులు వాయిదా

- త్వరలో మరో తేదీ నిర్ణయం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల శ్రీవారి ఆలయ బంగారు తాపడం పనులను ఐదు నుండి ఆరు నెలల పాటు వాయిదా వేస్తున్నామని, త్వరలో మరో తేదీ నిర్ణయిస్తామని టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి వెల్లడించారు. తిరుమల అన్నమయ్య భవనంలో ఈవో ఎవి.ధర్మారెడ్డితో కలిసి ఛైర్మన్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో విమానగోపురం బంగారు తాపడం పనులను స్థానిక కాంట్రాక్టరు నిర్దేశిత వ్యవధిలో పూర్తి చేయకపోవడంతో ఆలస్యం అవుతోందని చెప్పారు. తిరుమలలో ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా నిర్దేశిత వ్యవధిలో ఆనందనిలయం బంగారు తాపడం పనులు పూర్తి చేసేందుకు వీలుగా గ్లోబల్ టెండర్లకు వెళుతున్నామని, ఈ ప్రక్రియకు సమయం పడుతుండడంతో తాపడం పనులను వాయిదా వేశామని తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా శ్రీవారి ఆలయంలో తాపడం పనులు పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు.

దర్శన, సేవాటికెట్ల బుకింగ్‌తో పాటు పూర్తి సమాచారం నిక్షిప్తం

టిటిదేవస్థానమ్స్ మొబైల్ యాప్‌ను ప్రారంభించిన టిటిడి ఛైర్మన్

విశాలాంధ్ర - తిరుపతి : భక్తులకు మరింత మెరుగైన డిజిటల్ సేవలు అందించేందుకు ప్రయోగాత్మకంగా టిటిదేవస్థానమ్స్ పేరుతో రూపొందించిన మొబైల్ యాప్‌ను టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. తిరుమల అన్నమయ్య భవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ భక్తుల కోసం ఇప్పటివరకు గోవింద మొబైల్ యాప్ ఉండేదని, దీన్ని మరింత ఆధునీకరించి మరిన్ని అప్లికేషన్లు పొందుపరచి నూతన యాప్‌ను రూపొందించామని తెలిపారు. ఈ మొబైల్ యాప్ ద్వారా భక్తులు తిరుమల శ్రీవారి దర్శనం, సేవలు, వసతి, అంగప్రదక్షిణ, సర్వదర్శనం, శ్రీవారి సేవ బుక్ చేసుకోవచ్చన్నారు. విరాళాలు కూడా ఇదే యాప్ నుండి అందించవచ్చని చెప్పారు. పుష్ నోటిఫికేషన్ల ద్వారా తిరుమల శ్రీవారి ఆలయంలో జరిగే ఉత్సవాల వివరాలు ముందుగా తెలుసుకోవచ్చని, ఎస్వీబీసీ ప్రసారాలను లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ఈ యాప్ ద్వారా చూడవచ్చని తెలిపారు. తిరుమలకు సంబంధించిన సమస్త సమాచారం ఈ యాప్‌లో ఉందని, భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. జియో సంస్థ సహకారంతో టిటిడి ఐటి విభాగం ఈ యాప్‌ను రూపొందించినట్టు వివరించారు. సామాన్య భక్తులకు స్వామివారి సేవలు, దర్శనం, టికెట్లు, వసతి సులువుగా అందించేందుకు ఆన్లైన్ ద్వారా క్లౌడ్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నామని తెలిపారు. తద్వారా ప్రతినెలా దర్శనం, సేవలు, శ్రీవాణి టికెట్లతో పాటు తిరుమల, తిరుపతిలో వసతి కూడా ముందుగానే బుక్ చేసుకోగలుగుతున్నారని వివరించారు. నూతన యాప్ సేవలపై భక్తుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించి అవసరమైతే మరిన్ని పొందుపరుస్తామని చెప్పారు.

- భక్తులకు డిజిటల్ గేట్ వే : టిటిడి ఈవో: భక్తులకు సంబంధించిన అన్ని అవసరాల కోసం డిజిటల్ గేట్‌వేగా ఈయాప్ ఉపయోగపడుతుందని టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి అన్నారు. భక్తులు లాగిన్ అయ్యేందుకు యూజర్ నేమ్‌తోపాటు ఓటిపి ఎంటర్ చేస్తే చాలని, పాస్‌వర్డ్ అవసరం లేదని చెప్పారు. కంప్యూటర్ వాడడం తెలియనివారు కూడా వినియోగించేందుకు వీలుగా ఈ ప్రపంచస్థాయి యాప్‌ను రూపొందించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహకిషోర్, జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ ప్రెసిడెంట్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అనీష్ షా, ఐటి సలహాదారు అమర్, ఐటి జీఎం సందీప్, యాప్‌ను రూపొందించిన బృందం పాల్గొన్నారు.

కలవగుంట భరత్ రెడ్డి యువత ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి యువత ఆధ్వర్యంలో శుక్రవారం తొట్టంబేడు మండలం రామచంద్రాపురం, బంగారమ్మకాలనీలో యువతకు క్రికెట్ కిట్లు, క్యారం బోర్డ్ పంపిణీ చేశారు. కలగుంట భరత్ రెడ్డికి రామచంద్రపురం గ్రామస్తులు, యువత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. కలవగుంట భరత్ రెడ్డి సామాజిక సేవను వీరు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల మైనార్టీ యూత్ లీడర్ షేక్ షబ్బీర్ బాషా, ధన శేఖర్, వెంకటేష్, గోవిందుస్వామి, రమేష్, విజయ్ కుమార్, మోహనకృష్ణ, రామకృష్ణ, సాయి, దాము, ప్రశాంత్, సూరజ్, శేఖర్, గురవయ్య, చరణ్, ఆఫీజ్, కుష్వంత్, ముజామిల్, చక్రి, జమీర్, జంషీద్ తదితరులు పాల్గొన్నారు.

'యువగళం' నిరుద్యోగ యువతకు దిక్సూచి: డాక్టర్ యం.ఉమేష్ రావు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పగ, ప్రతీకారం, విద్వేషంతో, విధ్వంసంతో పేట్రేగిపోతున్న జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్యానికి బలైన ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ యువతకు నారా లోకేష్ చేపట్టిన 'యువ గళం' పాదయాత్ర ఒక దిక్సూచి కాబోతున్నదని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, బిసి వెల్ఫేర్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త కొత్త పరిశ్రమల స్థాపన ద్వారా ఉద్యోగాల కల్పన చేయాల్సిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, యువ శక్తిని నిర్వీర్యం చేసేలా ఉన్న పరిశ్రమలను వెళ్ళగొట్టి యువతరానికి తీరని ద్రోహం చేసిందని ఆరోపించారు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ వారి నివేదిక ప్రకారం 2019 ఏప్రిల్ నాటికి నాలుగు శాతం ఉన్న నిరుద్యోగిత, నేడు పదమూడు శాతానికి పైగా ఎగబాకడం చూస్తే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ యువతకు ఎంత ద్రోహం చేస్తున్నదో అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏటా డియస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు క్రమం తప్పకుండా చేపడతానని చెప్పి ఓట్లు దండుకొని, అధికారంలోకి వచ్చిన తరువాత ఉపాధ్యాయ విద్యను అభ్యసించిన నిరుద్యోగులను మోసం చేసి సుమారు ముప్పై వేలకు ఉపాధ్యాయ ఉద్యోగాల నియామకాలు చేపట్టకుండా ఆంధ్రా యువతకు తీరని ద్రోహం చేసిన జగన్మోహన్ రెడ్డికి యువ గళం ద్వారా నారా లోకేష్ నాయకత్వంలో తగిన బుద్ధి చెప్పబోతున్నారని హెచ్చరించారు. బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ వారి గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2020 జనవరి నాటికి సుమారు పదిహేను వేల పోలీసు ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయకుండా నిరుద్యోగుల పొట్ట కొట్టిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి యువ గళం సెగ తగలడం ఖాయమన్నారు. ఉపాధి, ఉద్యోగ కల్పనకు కేంద్ర బిదువులా రూపుదిద్దుకోబోయే అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసి సుమారు ఇరవై లక్షల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేసిన జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలనకు చరమగీతం పాడేందుకు ఆంధ్రా యువత యువ గళంలో గొంతు కలిపి ముందుకు వస్తున్నదని ఉమేష్ పేర్కొన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేలా ఆనాడు నారా లోకేష్ నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక అభివృద్ధికి పెద్దపీట వేయడం ద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు సృష్టిస్తే జగన్ పైశాచికత్వంతో అన్నింటినీ నాశనం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధోగతికి కారణమైనాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ అధ్యక్షుడు డి.వి.నారాయణ, మాజీ డైరెక్టర్ షేక్ ఖాదర్ భాషా, టి.ఎన్.టి.యు.సి. తిరుపతి పార్లమెంటు కార్యదర్శి చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం ఏ మణి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బీమాల భాస్కర్ ముదిరాజ్, వంశీకృష్ణ, అహ్మద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిషియన్స్ సంక్షేమమే లక్ష్యంగా నిరంతర కృషి

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : ఎలక్ట్రిషియన్స్ పాటు అనుబంధ వృత్తుల వారి సంక్షేమమే లక్ష్యంగా అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని తిరుపతి ప్రైవేట్ ఎలక్ట్రికల్, ప్లంబర్స్ వర్కర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు టీసీ. హరీష్ తెలిపారు. థామస్ ఎడిషన్ జయంతి సందర్భంగా గంధమనేని శివయ్య భవన్లో శుక్రవారం ఎలక్ట్రిషియన్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనికి ముందు ఎలక్ట్రికల్ అసోసియేషన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అసోసియేషన్ వ్యవస్థాపకుడు నందగోపాల్ పుష్పాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఎలక్ట్రిషియన్స్, ప్లంబర్స్, మోటారు మెకానిక్స్, రీవైండర్స్ వృత్తే జీవనాధారంగా సాగుతూ తమ కుటుంబాలకు ఆదరవుగా ఉన్నారన్నారు. వీరి సంక్షేమం పట్ల ప్రభుత్వం చర్యలు తీసుకొని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎలక్ట్రిషియన్స్, ప్లంబర్స్, మోటారు మెకానిక్స్, రివైండర్స్ వంటి వృత్తుల వారు. ఐక్యతతో ముందుకు సాగుతూ అభివృద్ధి పథంలో పయనించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ అసోసియేషన్లో సభత్వం నమోదు చేసుకోవాలని కోరారు. సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్కరికీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రధామ మంత్రి భీమా పథకం నమోదు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అసోసియేషన్ తిరుపతి నగర అధ్యక్షుడు యు.మురగయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి భానుప్రకాష్ రెడ్డి, కార్యదర్శి జీఎస్ఆర్. మూర్తి, కోశాధికారి పి. నీలకంతం, ఉపాధ్యక్షులు శేషాద్రి, వెంకట్రాయులు, రమేష్, సహాయ కార్యదర్శులు శివకుమార్, ప్రదీప్, పార్థసారథి, చెంచయ్య, గోపా, నాగరాజు, ఆనంద్, చంద్రశేఖర్, ఎల, కేషియన్, పంబర్, మోటారు మెకానిక్ లు పాల్గొన్నారు.

కోటి రూపాయలు వెచ్చించి...

భక్తుల కోసం శాశ్వత 120 బాత్‌రూమ్‌లు ఏర్పాటు

మహా శివరాత్రికి భక్తులకు అందుబాటులోకి: ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా భక్తుల కోసం కోటి రూపాయలు వెచ్చించి 120 శాశ్వత బాత్‌రూమ్‌లను శ్రీకాళహస్తీశ్వర పాలక మండలి ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఏర్పాటు చేస్తున్నారు. శ్రీకాళహస్తి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల కోసం శాశ్వత ప్రతిపాదికంగా కోటి రూపాయలు వెచ్చించి 120 బాత్రూంలను అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా శ్రీకాళహస్తీశ్వర పాలక మండలి ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు కృషి చేస్తున్నారు. శ్రీకాళహస్తి ఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న యాత్రికులు శ్రీ కాళహస్తిలో అడుగుపెట్టినప్పటి నుంచి బాత్రూంలో కోసం పడుతున్న అగచాట్లను గుర్తించిన శ్రీకాళహస్తీశ్వర పాలక మండలి ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు భక్తులు అవస్థలు తీర్చే విధంగా స్పందించారు. భక్తులకు అందుబాటులో ఉండే ప్రాంతాల్లో శాశ్వత ప్రతిపాదికంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు అవస్థలు పడని విధంగా బాత్రూంలో అందుబాటులో తీసుకొచ్చే విధంగా ఇంజనీరింగ్ శాఖను ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అనేకమంది షుగర్ తో పాటు వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వచ్చిన వెంటనే బాత్ రూమ్ కి వెళ్లాల్సిన అవసరం ఏర్పడుతూ ఉండడంతో శ్రీకాళహస్తీశ్వర పాలక మండలి ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేక చొరవ చూపి బాత్రూం నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నారు. శ్రీకాళహస్తి జలవినాయకుడు సమీపంలో 32 లక్షలు వెచ్చించి బాత్రూములు నిర్మాణం చేపట్టారు. అలాగే రాజగోపురం వద్ద 33 లక్షలు వెచ్చించి బాత్రూములు నిర్మిస్తున్నారు. అలాగే టూరిస్ట్ బస్టాండ్ వద్ద 18 లక్షలు వెచ్చించి బాత్రూంలో నిర్మాణ పనులు చేపట్టారు. ఈ నిర్మాణ పనులను దేవస్థానం ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు పాలక మండలి సభ్యులతో కలిసి పరిశీలన చేశారు ఎక్కడ కూడా నాణ్యత లోపం లేకుండా నిర్మాణం చేయాలని ఆదేశించారు. దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మరుగు దొడ్లు భక్తులకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నామని, సువర్ణముఖి నదిలో మురుగు కలవకుండా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సుమారు కోటి రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న బాత్రూంలను మహాశివరాత్రి నాటికి భక్తులకు అందుబాటులోకి తెచ్చే విధంగా పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఇకపై కాళహస్తికి వచ్చే భక్తులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు పడకుండా శాశ్వత ప్రతిపాదికంగా బాత్‌రూమ్‌లను అందుబాటులోకి తీసుకొస్తున్నామని శ్రీకాళహస్తీశ్వర పాలక మండలి ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండ సభ్యులు సాధన మున్న రాయల్, ఆలయ ఇంజనీరింగ్ అధికారులు ఈఈ శ్రీనివాస్ రెడ్డి,ఏఈఈకిషోర్,వర్క్ఇన్‌స్పెక్టర్ ప్రతాప్, సూర్య ప్రసాద్, కాంట్రాక్టర్లు హరి తదితరులు పాల్గొన్నారు.

దద్దరిల్లిన వెంకటగిరి యువగళం సంఘీభావ పాదయాత్ర

విశాలాంధ్ర- తిరుపతి: వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ గంగోటి నాగేశ్వరావు ఆధ్వర్యంలో యువగలం సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ తెలుగు యువత మరియు వెంకటగిరి నియోజకవర్గ ఐటీడీపీ కలిసి ముఖ్యపాత్ర పోషించారు. నారా లోకేష్ గారు చేపట్టినటువంటి రాష్ట్రవ్యాప్తంగా యువగళం పాదయాత్ర కి సంఘీభావంగా మేము సైతం అంటూ వెంకటగిరి నియోజకవర్గం అన్ని మండలాల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు. వెంకటగిరి గ్రామశక్తి శ్రీ పోలేరమ్మ తల్లికి మండల పార్టీ అధ్యక్షులుపప్పు చంద్రమౌళి రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, 101 టెంకాయలు కొట్టడం జరిగింది. తదుపరి అక్కడ నుంచి వెంకటగిరి పట్టణ వీధుల్లో పాదయాత్రగా బయలుదేరి, క్రాస్ రోడ్ దగ్గర తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి పులుకోలు రాజేశ్వరరా వు ఆధ్వర్యంలో మానవహారం ఏర్పాటు చేయడం, తరువాత పట్టణ అధ్యక్షులుశ్రీరామదాసు గంగాధర్మరియు తెలుగు యువత ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోని మండల మరియు టౌన్ పార్టీ అధ్యక్షులు, డక్కిలి మండల పార్టీ అధ్యక్షులు,మాజీ జడ్పీటీసీ సభ్యులు మరియు ముఖ్య నాయకులు, బాలయపల్లి మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు, రాపూరు మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు నియోజకవర్గ తెలుగు మహిళా కమిటీ సభ్యులు, పార్లమెంట్, నియోజకవర్గ కమిటీ సభ్యులు, నియోజకవర్గ అనుబంధ కమిటీ, మండల కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు, పార్లమెంట్ అనుబంధ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు

యువగళం పాదయాత్ర విజయవంతం కావాలి

- కాళికాదేవికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాద యాత్ర విజయవంతం కావాలని సుధీర్ రెడ్డి సూచనతో ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో శ్రీదక్షిణ కాళికాదేవికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారా లోకేష్ బాబు కుప్పంలో ప్రారంభించిన యువగళం పాద యాత్ర విజయవంతం కావాలని శ్రీకాళహస్తిలో వెలిసిన శ్రీ దక్షిణ కాళికాదేవి ఆలయప్రాంగణంలో శుక్రవారం 11.30 గంటలకు శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి వెంకట సుధీర్ రెడ్డి సూచనలతో తిరుపతి పార్లమెంట్ తెలుగు రైతు ఉపాధ్యక్షుడు టి. ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే 108 కొబ్బరి కాయలు కొట్టి అమ్మ వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేసి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి వెంకట సుధీర్ రెడ్డి సూచనలతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ బాబు రాష్ట్ర భవిష్యత్తు కోసం శుక్రవారం కుప్పంలో ప్రారంభించిన యువ గళం పాద యాత్ర 400 రోజులు, 4000 కిలోమీటర్లు నిరాటకంగా సాగి పాదయాత్ర విజయవంతం కావాలని అమ్మ వారిని కోరి పూజలు చేయడం జరిగిందన్నారు. అలాగే ఈ యాత్రలో లోకేష్ బాబు నడిచేందుకు తగిన శక్తి ప్రసాదించాలని ముక్కోటి దేవతలను కోరుకుంటూ లోకేష్ బాబుకు అమ్మవారి ఆశీస్సులు మెండుగా వుండాలని తెలుగుదేశం నాయకులు కోరి పూజలు చేశామన్నారు. ఈ పూజా కార్యక్రమంలో 8 వార్డులకు చెందిన టీడీపీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ పి.ప్రసాద్ నాయుడు, ఎం. నాగరాజు రెడ్డి , ఎం ఎస్ రెడ్డి ,ఎం. దొరబాబు గౌడ్ , అత్తిరాల భాస్కర్ గౌడ్ , ఆర్ముగం , ఏ. మురళి రెడ్డి, కెవి ప్రతాప్ రెడ్డి, మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యువ గళం విజయవంతం కావాలి

- టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు ఎన్టీఆర్ రాజు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువ గళం పాదయాత్ర విజయవంతం కావాలని టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు ఎన్టీఆర్ రాజు శుక్రవారం తెలిపారు.ఎన్నికలకు ఇంకా సమయం ఉందని ఈ లోగా ఎన్నో కుట్రలు చేసే ప్రమాదం ఉందని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. దివంగత ఎన్టీ రామారావు మనవడు నందమూరి నారావారి ఇంటి పౌరుషం ప్రజల కోసమై పాదయాత్రగా పర్యాయన్నమయ్యాడని వివరించారు. రాజకీయాల్లో నలుగురు బాగుండాలని లోకేష్ బాబు చేస్తున్న పాదయాత్రకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కలియుగ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని, ఆయనకి మనోధైర్యంతో పాటు ఆయురారోగ్యాలు కల్పించాలని వెంకటేశ్వర స్వామిని మనసారా వేడుకుంటున్నామని వివరించారు.నా కర్మకొద్దీ నడవలేని స్థితిలో ఉన్నానని, ఫ్యాక్షనిస్టు పాలకుల పాపాల భైరవులై ఆ బిడ్డ నారా లోకేష్ ను అడ్డుకోవాలని చూస్తున్నారని తెలియజేశారు. అధికారంలో ఉన్న పార్టీ అభివృద్ధి సంక్షేమాన్ని విస్మరించి పన్నుల రూపంలో బాదుతున్న విషయాన్ని ప్రజలంతా గమనించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావడం తథ్యమని, ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తి పాలన రాష్ట్రానికి ఎంతో అవసరం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడు గాని ముందుచూపుతో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ ఇదే అని గుర్తు చేశారు

ప్రైవేట్ ఎలక్ట్రిషియన్లకు ప్రభుత్వ సాయం అందించాలి

విశాలాంధ్ర - పాకాల : ప్రైవేట్ ఎలక్ట్రిషియన్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ఆర్థిక సాయం చేయాలని పాకాలప్రైవేట్ ఎలక్ట్రిషియన్ సంఘం ప్రెసిడెంట్ షబ్బీర్ తెలిపారు. శుక్రవారం పాకాల పట్టణంలో ఎలక్ట్రిషియన్ డే ను ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షబ్బీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో షబ్బీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు అందించే విధంగానే ప్రైవేట్ ఎలక్ట్రిషియన్లకు ప్రతి ఏడాది ఆర్థిక సాయం చేయాలని తెలిపారు. నిత్యజీవితంలో ఎలక్ట్రిషన్లు ప్రధాన పాత్ర పోషిస్తారని వీరు లేకుంటే బల్బులు, ఫ్యాన్లు వంటి నిత్యవసర పరికరాలు పనిచేయక ప్రజలు చాలా ఇబ్బందులు పడతారని కావున తమ కష్టాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ప్రైవేటు ఎలక్ట్రిషన్లకి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి బాలాజీ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మధుసూదన్ రావు, ఎలక్ట్రిషియన్ లు లోక్ సింగ్, శెభాష్టియన్, గంగాధర్, మునికృష్ణ ,బాబు, పురుషోత్తం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీని బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా మారుద్దాం

- పోర్డ్ డైరెక్టరు జల్లా లలితమ్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆంధ్రవదేశ్ ను బాల్యవివాహాలు లేని రాష్ట్రంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పోర్డ్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టరు జల్లా లలితమ్మ కోరారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం క్రై, ప్రగతి, పోర్డ్ స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని బాల్య వివాహాల నిర్మూలన చేయాలని కోరుతూ రాష్ట్ర స్థాయి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జల్లా లలితమ్మ మాట్లాడుతూ... బాల్య విహహాల్లో దక్షిణ భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందన్నారు. తాజా గణాంకాల ప్రకారం ఏపీలో 29శాతం బాల్య విహహాలు జరుగుతున్నాయన్నారు. ఇది చాలా బాధాకరమైన విషయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో బాలికల సంఖ్య కూడా గణనీయంగా తగ్గతోందన్నారు. ఏపీలో ప్రస్తుతం ప్రతి వెయ్యి మంది పురుషులకు 934మంది మాత్రమే మహిళలు ఉన్నారన్నారు. తమిళనాడు ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. తమిళనాడులో ప్రతి వెయ్యి మంది పురుషులకు 838మంది మహిళలు మాత్రమే ఉన్నారని తాజా గణంకాలు చెబుతున్నాయన్నారు. ఈ గణాంకాలు చూస్తే సమాజంలో మహిళలు ఎంత వివక్షకు గురవుతున్నారో అర్థమవు తోందన్నారు. ఈ పరిస్థితులు మారకపోతే భవిష్యత్తు అంధకారంగా మారడం ఖాయమని జల్లా లలితమ్మ అభిప్రాయపడ్డారు. ఇటీవల కాలంలో ఆడపిల్లల సంఖ్య గణనీయంగా తగ్గుతున్నాయని తాజా నివేదికలు చెబుతున్నాయన్నారు. ఆడపిల్లలు లేకపోతే సమాజంలో మనుగడే ఉండదన్నారు. ఈ వివక్ష కారణంగా భవిష్యత్తు ప్రమాదకరంగా మారునుందని ఆమె తెలిపారు. పేదరికం, నిరక్షరాస్యత, అవగాహన లేమి కారణంగా చదువుకునే వయసులో ఆడపిల్లలు చంకన బిడ్డ నెత్తుకుని తిరుగుతున్నారన్నారు. ఇలాంటి వారు బాల్యం పూర్తిగా కోల్పో తున్నారని జల్లా లలితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాల కారణంగా చిన్నవయసులోనే పిల్లలు కలిగి... బాలికలు రక్తహీనత బారిన పడుతున్నారన్నారు. అతిచిన్నవయసులోనే బాలికలకు వివాహం చేయడం వలన క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడి చాలా మంది అర్థంతరంగా మృత్యు వాత పడుతున్నారని ఆమె తెలిపారు. సమాజంలో వివక్ష కారణంగా ఆడపిల్లలను ఎదగనివ్వడం లేదని... వారిని చదువుకోనివ్వడం లేదని... వారి భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నారని జల్లా లలితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. మూఢ నమ్మకాలు, మూఢాచారాలు, కులతత్వం కూడా మహిళల పాలిట శాపంగా మారుతు న్నాయ న్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలకు పూర్తిగా భద్రత కరువైందన్నారు. మహిళలు ఎదగాలంటే సమాజంలో మౌళిక మార్పు రావాలని జల్లా లలితమ్మ అభిప్రాయపడ్డారు. ఆడపిల్లలు సులభంగా చదువుకోవడానికి గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు అప్ గ్రేడ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆడపిల్లలు ప్రతి ఒక్కరూ విద్యపై దృష్టి కేంద్రీకరించాలని ఆమె కోరుకున్నారు. నేటి పిల్లలే రేపటి దేశ సంపద అని జల్లా లలితమ్మ అన్నారు. పాఠశాలల్లో చారిత్రక అంశాలతో పాటు సామాజిక విద్య బోధించాల్సిన అవసరం ఉందన్నారు. విలువలు గల విద్య నేర్పినపుడే విద్యార్థులు మంచి పౌరులుగా తయారవుతారని ఆమె అభిప్రాయ పడ్డారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయదానికి జీవ నైపుణ్యాలు కూడా నేర్పాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలు నిర్మూలించాలంటే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం జిల్లా స్థాయిలో ఓ ప్రత్యేక అధికారిని నియయ మించాలని జల్లా లలితమ్మ డిమాండు చేశారు. అంతకు మునుపు ప్రగతి స్వచ్ఛంధ సంస్థ డైరెక్టరు కేవీ రమణ మాట్లాడుతూ... గిరిజన కాలనీల్లో నేటికీ 80శాతం బాల్య వివాహాలు జరుగుతున్నా యన్నారు. ఈ బాల్య వివాహాలు గిరిజనుల జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నా యన్నారు. బాల్య వివాహాల నిర్మూలన కోసం తమ సంస్థ 2004వ సంవత్సరం నుంచి పని చేస్తోందన్నారు. శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించే శివ పార్వతుల కల్యాణం రోజున గతంలో వందల సంఖ్యలో బాల్య వివాహాలు జరిగేవన్నారు. ఈ సమస్యపై ఛైల్డ్ రైట్స్ అండ్ యూ స్వచ్ఛంధ సంస్థ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిందన్నారు. అదేవిధంగా మానవ హక్కుల కమిషనుకు ఫిర్యాదు చేయడంతో ఆ కమిషను ఛైర్మన్ జస్టిస్ సుభాష్ రెడ్డి ఇక్కడకు విచారణకు వచ్చారన్నారు. ఆ ఆ తరువాత అధికార యంత్రాంగం, స్వచ్ఛంధ సంస్థలు, పత్రికలు కారణంగా శివ పార్వతుల కల్యాణం రోజున శ్రీకాళహస్తిలో బాల్య వివాహాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. గత ఏడాది నిర్వహించిన మహాశివరాత్రి ఉత్సవాల్లో కనీసం ఒక్క బాల్య వివాహం కూడా జరగలేదన్నారు. ఈ నేపథ్యంలోనే బాల్య వివాహాల నిర్మూలనకు శ్రీకాళహస్తిని ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర వ్యాప్తంగా క్రై, ప్రగతి, పోర్డ్ స్వచ్ఛంధ సంస్థలు పని చేయాలనే ఆశయంతో ఇక్కడ సమావేశం నిర్వహించి ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నామన్నారు. బాలల హక్కుల సంరక్షణ, బాల్య వివాహాల నిర్మూలనపై 'క్రై' స్వచ్ఛంధ సంస్థ దేశ వ్యాప్తంగా 23 రాష్ట్రాల్లో పని చేస్తోందన్నారు. ఆ సంస్థతో కలసి తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల పరిధిలో తాము పని చేస్తున్నట్లు కేవీరమణ తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం బాల్య వివాహాలు చేసుకుని ఇబ్బందులు పడుతున్న శైలజ, షేక్ సారా అఫ్రీన్, పవిత్రతో పాటు మరికొందరు తమ సమస్యలు మీడియాకు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్రై, పోర్డ్, ప్రగతి స్వచ్ఛంధ సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో రథసప్తమి వేడులకు సర్వం సిద్ధం..!

ఏడు వాహనాలపై ఊరేగనున్న కల్యాణ వెంకన్న చక్రస్నానంకు సిద్ధమైన పుష్కరణి

ప్రత్యేక పుష్పాలంకరణతో స్వామి వారి దర్శనం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలో ఈ నెల 28న రథ సప్తమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడానికి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సర్వంసిద్ధంచేశారు.ఏడువాహనాలపైవిహరించేస్వామివారిరథసప్తమివేడుకలను మినీ బ్రహ్మోత్స వాలుగా పిలవడం పరిపాటి.సూర్య జయంతి పర్వదినాన శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి వారు సప్త వాహనాలపై ఊరేగుతూ భక్తులను కటాక్షిస్తారు. ఇప్పటికే ఆలయంతో పాటు పుష్కరణి పరిసరాలను శుభ్రం చేసిన ఆలయ సిబ్బంది ప్రత్యేక పుష్పాలతో గర్భాలయాన్ని ముస్తాబు చేశారు. శనివారం ఉదయం 5. 30గంటల నుంచే వాహన సేవలు ప్రారంభం అవుతుండటంతో అందుకు తగ్గ ఏర్పాట్లు అన్నీ పూర్తి చేశారు.

వాహనసేవలు ఇలా..:28వ తేదీ శనివారం ఉదయం 5.30 నుంచి 7.30 గంటల వరకు (సూర్యోదయం ఉదయం 6.45 గంటలకు)- సూర్యప్రభ వాహనం, ఉదయం 9 నుంచి 10 గంటల వరకు- చిన్నశేష వాహనం 11గంటల నుంచి 12 గంటల వరకు- గరుడ వాహనం, మధ్యాహ్నం 1 గంటల నుంచి 2 గంటల వరకు- హనుమంత వాహనం మధ్యాహ్నం 2 గంటలపైన - చక్రస్నానం, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు- కల్పవృక్ష వాహనం, 6 గంటల నుంచి 7 గంటల వరకు- సర్వభూపాల వాహనం, రాత్రి 8 నుంచి 9 గంటల వరకు- చంద్రప్రభ వాహనంపై స్వామి వారు ఊరేగనున్నారు.ఇలా సప్త వాహనాలపై ఒక్క రోజు బ్రహ్మోత్సవంగా పిలవడే రథసప్తమి వేడుకలను తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు తరలి రానున్నడంతో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేశారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో టిడిపి శ్రేణులు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- పుంగనూరు: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుప్పం టు ఇచ్చాపురం వరకు చేపట్టు యువ్వగలం పాదయాత్ర ఎటువంటి ఇబ్బందులు జరగకుండా విజయవంతం కావాలని పట్టణం మరియు మండలం టిడిపి నాయకులు కార్యకర్తలు పట్టణంలో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు శుక్రవారం రోజున నిర్వహించడం జరిగింది అలాగే ఆలయ ఏదుట 101 టెంకాయలు కొట్టడం జరిగింది ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు ఎలాంటి ఆటంకాలు లేకుండా పాదయాత్ర సాఫీగా జరిగే దానికి ప్రతి ఒక్క టిడిపి నాయకులు కార్యకర్తలు పని చేయాలని సూచించారు యువత సైతం యువ్వగలం పాదయాత్రలో పాల్గొనాలని కోరడం జరిగింది అనంతరం పట్టణం మరియు మండల పరిధిలో ఉన్న టిడిపి శ్రేణులు దాదాపు 50 వాహనాల్లో కుప్పం లో జరుగుతున్న నారా లోకేష్ పాదయాత్రకు బయలుదేరి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుబ్రమణ్యం రాజు సయ్యద్ సుహేల్ భాష సివిరెడ్డి పోలీస్ గిరి రామయ్య దేశాధి ప్రకాష్ మాధవరెడ్డి ప్రసాద్ స్వామి సద్దాం నూరుల్లా షామీర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రవేట్ లేఔట్లలో 5 శాతం భూమి ఇవ్వాల్సిన పనిలేదు

విశాలాంధ్ర - చిత్తూరు : నూతనంగా ఏర్పాటు చేసే ప్రైవేట్ లేఔట్ల ఆమోదం కోసం ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబరు 145ను రద్దు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసినట్లు నగర కమిషనర్ డా. జె అరుణ తెలిపారు. జీఓ ఎంఎస్ నెంబర్ 145 ప్రకారం ప్రైవేటు సంస్థలు, వ్యక్తులు నూతనంగా ఏర్పాటు చేసే లేఔట్లలో 5 శాతం భూమిని జిల్లా కలెక్టర్ కు అప్పగించాల్సి ఉండేది. సదరు లేఔట్ లో స్థలం ఇవ్వలేని పక్షంలో 5శాతం భూమికి సమానమైన మొత్తాన్ని మార్కెట్ వ్యాల్యూ ప్రకారం చెల్లించాల్సి ఉండేది. ప్రజలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పలు సంస్థల నుండి అందిన వినతుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఎంఎస్ నెంబర్ 145 ను ఉపసంహరిస్తూ.. తాజాగా జీవో ఎంఎస్ నెంబర్ 13 జారీ చేసిందన్నారు. తాజా ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం నగరపాలక సంస్థ పరిధిలో ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు ఏర్పాటు చేసిన, చేస్తున్న లేఔట్లకు సంబంధించి నిబంధనల మేరకు దరఖాస్తులు చేసుకోవాలని కమిషనర్ కోరారు.

నేడు లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం రథసప్తమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమార ఆచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

బిటిఏ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల ఎం ఆర్ సి కార్యాలయంలో శుక్రవారం బహుజన్ టీచర్స్ అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ డైరీని ఎంఈఓ సిద్దరామయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులను అవగాహన చేసుకుని భోజనం చేయాలని సూచించారు. అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ పురస్కారం అందుకున్న ఎంఈఓ ను బి టి ఏ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు సన్మానించారు .ఈ కార్యక్రమంలో బిటిఏ సంఘ నాయకులు వెంకటయ్య, గణేష్ ప్రసాద్,రె డ్డప్పరెడ్డి ,ఎం ఆర్ జయంత్ ,సి ఆర్ పి లు మునీర్ అహ్మద్ ,మునీశ్వర, వేణుగోపాల్, అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

శ్యాంమ్ ప్రసాద్ రెడ్డి గెలిపించుకుందాం

-నియోజకవర్గం పరిశీలకులు వెంకటరమణారెడ్డి

విశాలాంధ్ర - కార్వేటినగరం: పట్టు భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్ ప్రసాద్ రెడ్డి గెలిపించుకనేందుకు ఉద్యోగ,ఉపాధ్యాయలు, పట్టభద్రులు సహకరించాలని జీడీ నెల్లూరు నియోజకవర్గం పరిశీలకులు వెంకటరమణారెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని ఆర్కేవీ బీపేట సచివాలయం ఆవరణంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పట్టభద్రులతో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకురాలు కె.కృపాలక్ష్మి, ఎంపీపీ లత ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్ ప్రసాదొడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి కుమార్తె కృపాలక్ష్మి మాట్లాడుతూ పట్టుభద్రుల ఎమ్మెల్సీగా శ్యామ్ ప్రసాద్ రెడ్డి గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి జీడీనెల్లూరు నియోజకవర్గం నుంచి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో భాగంగా ఎంఎం విలాసం, అన్నూరు, ఆశత్తూరు, కత్తెరపల్లి, గాజంకి, అమ్మపల్లి, సీడీ కండ్రిగ సచివాలయాల్లో పర్యటించి ఉద్యోగ, ఉపాధ్యాయులు, పట్టభద్రులతో సమావేశమై శ్యామ్ ప్రసాదొడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ ధనంజయవర్మ, వైస్ ఎంపీపీ కార్తీన్రెడ్డి, శేషాద్రి, శేఖర్రాజు, చందురాజు ధనశేఖర్ వర్మ, పురంధర్, దాము. లోకనాథనాయుడు,సర్పంచ్లు దివ్య, మంగమ్మ, ఏఎంసీ వైస్ చైర్మన్ గోపి. సచివాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు. పలువురు పాల్గొన్నారు.

జూనియర్ అసిస్టెంటికి ఘన సన్మానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండలంలోని డీఎంపురం జెడ్పీ హైస్కూల్లో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులుకు ఘనంగా సత్కరించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ద్వారా శ్రీనివాసులు ఉత్తమ అవార్డును పొందడంతో శుక్రవారం పాఠశాలలో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు నమశివాయ మాట్లాడుతూ విధినిర్వహణలో శ్రీనివాసులు చూపిన అంకితభావానికి గుర్తింపు వచ్చినట్లు చెప్పారు. భవిష్యత్లో కూడా మరెన్నో ప్రశంసలు పొందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల భవిష్య నిధి సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర చిత్తూరు : కార్మికుల భవిష్యనిది కి సంబంధించి సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కార్మికుల భవిష్య నిధి సంస్థ నోడల్ ఆఫీసర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు.

శుక్రవారం ఉదయం స్థానిక డిఆర్డిఏ సమావేశం నందు కార్మికుల భవిష్య నిధి సంస్థ రీజనల్ కమిషనర్ డాక్టర్ జ్ఞానేంద్ర కుమార్ కనేజియా పర్యవేక్షణలో ప్రవేటు ప్రభుత్వ రంగ సంస్థల యజమానులు, హెచ్ ఆర్ లు ఉద్యోగులు,పింఛన్ దారులకు నిధి ఆప్కే నికట్ ద్వారా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్మిక సంస్థలో నిధి ఆప్కే నికట్ ద్వారా ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకురా వాలన్నారు. సమస్యలు ఉంటే అర్జీలు ద్వారా మాకు అందజేసిన యెడల ఈ ఫిర్యాదులను రీజనల్ పిఎఫ్ కార్యాలయం కడపకు పంపించి సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతుంది అని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి, సంస్థ యొక్క కొత్త సేవల గురించి వివరించారుప్రతి నెల 27వ తేదీన కార్మికుల భవిష్యనిధి సంస్థ, జిల్లాలో అవగాహన కార్యక్ర మంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.పలువురు కార్మికుల భవిష్యనిధి కి సంబంధించిన సమస్యల అర్జీలను జిల్లా నోడల్ ఆఫీసర్ కు అందజేశారు.. ఈ కార్యక్రమంలో కార్మికుల భవిష్య నిధి సంస్థ తిరుపతి కార్యాలయ సభ్యులు ప్రేమ్ లాల్, హేమాద్రి వివిధ సంస్థల యజమానులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌ది చైతన్యరథం, చంద్రన్నది వస్తున్నా మీ కోసం, మనది యువగళం

యువగళం సభకు అధిక సంఖ్యలో తరలి వచ్చిన జనం

యువగళం పాదయాత్ర ను కుప్పం లో ప్రారంబించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

విశాలాంధ్ర - కుప్పం : ఇసుకేస్తే రాలనంత జనం హాజరయ్యారు అని, కంచుకోటకి మారుపేరు కుప్పం అని యువగళం భారీ బహిరంగ సభ లో అన్న కార్యదర్శి నారా లోకేష్ . యువగళం..మన గళం..ప్రజాబలం అని అన్న ఎన్టీఆర్‌ది చైతన్యరథం, చంద్రన్నది వస్తున్నా మీ కోసం, మనది యువగళం అని ప్రస్తావించారు. రాష్ట్రాభివృద్ధి చేసిన హక్కుతో పాదయాత్ర చేస్తున్నా అన్నారు. పది మంది మంత్రులు నాపై విమర్శల దాడి చేశారు. ఏ హక్కుతో పాదయాత్ర చేస్తారని నన్ను ప్రశ్నిస్తున్నారు వైసీపీ నేతలు. 25 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు వేయించిన ఘనత నాది. 25 లక్షల వీధి దీపాలు వేయించాను. ఐటీలో నలభై వేల మందికి ఉద్యోగాలు కల్పించిన మంత్రిగా వస్తున్నాను. ఎలక్ట్రానిక్స్ రంగంలో 40 వేల ఉద్యోగాలు కల్పించింది నేనే, మూడుశాఖల మంత్రిగా చేసిన అభివృద్ధి హక్కుతో పాదయాత్ర చేస్తున్నాను. వైసీపీ పాలనలో రాష్ట్రానికి ఏం పీకారని ప్రశ్నిస్తున్నాను. వైసీపీ మంత్రుల్లా వీధుల్లో డ్యాన్సులు వేస్తే పరిశ్రమలు రావు. కేసినోలు నడిపితే పరిశ్రమలు రావు మంత్రి గారూ అన్నారు. ఒక్క చాన్స్ జగన్ రాష్ట్రాన్ని 67 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాడు. పొట్టి శ్రీరాములు త్యాగంతో ఏర్పడింది ఆంధ్రప్రదేశ్. ఎన్టీఆర్ కృషితో తెలుగుజాతి ఆత్మగౌరవం పెరిగింది. చంద్రన్న పాలనతో దేశమే కాదు..ప్రపంచానికే మన ఖ్యాతి పెరిగింది. అరవై ఏళ్లకి పైగా ముఖ్యమంత్రులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడ్డారు. ఒక్క చాన్స్ పేరుతో వచ్చిన జగన్ తన మూడున్నరేళ్ల పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేశాడు. 67 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్‌ని వెనక్కి తీసుకుపోయాడు జగన్. ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు, మహిళలు అంతా ఈ ప్రభుత్వం బాధితులే అని అన్నారు. ప్రభుత్వం అవినీతిపై మాట్లాడితే కేసులు- ఉద్యమిస్తే జైలు, రాష్ట్రం పరిస్థితిపై యువత ఆందోళనలు చూశాక వచ్చిన ఆలోచనే యువగళం అన్నారు. ప్రభుత్వ అరాచకాలు, అవినీతిపై పోరాడే యువతకు యువగళం ఓ వేదిక గా పరిగణించారు.

సీఎం జగన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించిన నారా లోకేష్: జగన్ మోహన్ రెడ్డి అంటే జాదూ రెడ్డి గుర్తొస్తాడు. మైసూర్ బోండాలో మైసూరు ఉండదు, జాదూరెడ్డి జాబ్ క్యాలెండర్లో ఉద్యోగాలు ఉండవు అన్నారు. గ్రూప్1,2 నోటిఫికేషన్లలో 36 ఉద్యోగాల భర్తీకి ప్రకటన ఇవ్వడానికి సిగ్గులేదా జాదూరెడ్డి అని ప్రశ్నించారు. జాదూరెడ్డి యువకుల్ని మోసగించాడు, పాదయాత్రలో ప్రతీ గడప ఎక్కి 2.30 లక్షలు ప్రభుత్వ ఉద్యోగాలు తీస్తానని హామీ ఇచ్చిన జాదూరెడ్డి ఏమైంది నీ హామీ? అని ప్రశ్నించారు. లిప్రతి ఏటా ఇస్తానన్న జాబ్ క్యాలెండర్ ఏమైంది జాదూ రెడ్డి? ఏటా 6500 కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తానన్న జాదూ రెడ్డి ఒక్క పోస్టయినా భర్తీ చేశాడా అని ప్రజల్ని అడిగారు. మెగా డీఎస్సీ అన్నాడు..దగా చేశాడు, జగన్ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగాలు రాలేదనే నిరాశతో 300 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు.

ఒత్తిడిని జయిస్తే విజయం మీదే

సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకట రమణా రెడ్డి

విశాలాంధ్ర ఐరాల: విద్యార్థులు ఒత్తిడిని జయిస్తే విజయం సాధిస్తారని సమగ్ర శిక్ష అభియాన్ ఎపిడి వెంకట రమణ రెడ్డి అన్నారు.

శుక్రవారం ఐరాల మండలం పొలకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి. వెంకట రమణ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. 2018 సంవత్సరం నుండి పరీక్ష పే చర్చా కార్యక్రమం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. అందులో భాగంగా శుక్రవారం తల్కటోరా స్టేడియం ఢిల్లీలో విద్యార్థులతో ప్రధాని లైవ్ ప్రోగ్రాం లో మాట్లాడుతూ పరీక్షలు అంటే విద్యార్థులకు భయం, ఒత్తిడిని ఎలా అధికమించాలో అవగాహన కల్పించారు. విద్యార్థులు ,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి, మనో ధైర్యాన్ని ఇవ్వాలని తెలిపారు. ఈ పరీక్ష పే చర్చ లైవ్ షో విద్యార్థినీ విద్యార్థులు కలిసి సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి. వెంకట రమణారెడ్డి వీక్షించారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం హై స్కూల్ నందు జరుగుతున్న నాడు నేడు లో అభివృద్ధి పనులను పర్యవేక్షించి, వేగంగా పూర్తి చేయాలని అన్నారు.

ఉత్తమ ఎంపిడిఓగా నిర్మల దేవి

విశాలాంధ్ర - ఐరాల: ఉత్తమ ఎం పి డి ఓ అవార్డు వచ్చిన సందర్భంగా ఐరాల మండల ఎంపీడీవో నిర్మల దేవి గారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి ధనచంద్రారెడ్డి, 35 యర్లం పల్లి ఎంపీటీసీ లతా రాజేష్ రెడ్డి, మండల సేవాదళ్ కన్వీనర్ బ్రహ్మ తేజ, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బుల్లెట్ రాము తదితరులు.

అష్టావధానం కార్యక్రమం

పలమనేరు - విశాలాంధ్ర: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా అష్టావధానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు అష్టావధాన కార్యక్రమం చాలా ఘనంగా జరిగిందన్నారు .ఇందులో ప్రముఖ అవధాని మల్లెల నాగరాజు అవధానం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... తెలుగు భాషను సంస్కృతిని నేటితరం ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని అందుకోసం ఇలాంటి ఎన్నో కార్యక్రమాల అవసరం ఉందని అందుకు మా పాఠశాల ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని ప్రకటించారు. అనంతరం ప్రముఖ కవి మాధవ రెడ్డి మాట్లాడుతూ... అవధానం ప్రస్తుతం తెలుగు భాషలో మాత్రమే మిగిలి ఉన్న ఒక విశిష్ట ప్రక్రియని ఇలాంటి యువకులు అవధానంలోకి రావడం సంతోషించదగిన శుభపరిణామం అని ఇలాంటి సాహితీ ప్రక్రియల ద్వారా మాత్రమే పద్యం ఇంకా బతికి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాధవ రెడ్డి, తులసి నాదం నాయుడు, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి,తులసీరామ్, దోర్నాధుల సిద్ధార్థ, దేవరాజు, బాలకృష్ణ మూర్తి శివశంకర్, పాల్గొన్నారు. అవధానం అనంతరం ప్రముఖ సాహితీ పోషకులు శ్రీపురం సీతారామయ్య, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు జయకుమార్, వాసు మూర్తి, సన్మానం చేశారు. ఘనంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయుల బృందం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

రథసప్తమికి కూరగాయల వితరణ



పలమనేరు- విశాలాంధ్ర: తిరుమల తిరుపతి దేవస్థానంనకు రథసప్తమి సందర్భంగా విచ్చేసే భక్తులకు అన్నదానం కోసం శ్రీవారి సేవకుడు కాపువల్లి రవీందర్ రెడ్డి కోలారు కూరగాయల మార్కెట్ నుండి చింతామణి మార్కెట్ నుండి 20 టన్నుల కూరగాయలను తిరుమల తిరుపతి దేవస్థానం వారి వాహనంలో తిరుమలకు తరలించారు. ఈ సందర్భంగాకాపుపల్లి రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ... లక్షల సంఖ్యలో విచ్చేసే భక్తులకు అన్నదానం కోసం అవసరమైన కూరగాయలను పంపించాల్సిందిగా తిరుమల తిరుపతి దేవస్థానం వెంగమాంబ అన్నదాన సత్రంవారు కోరగా వెంటనే కూరగాయలను తరలించడం జరిగిందన్నారు.కూరగాయలను మార్కెట్ యాజమానులు రైతులు స్వచ్ఛందంగా అందించి స్వామి వారిపై భక్తిని చాటుకున్నారు.ఈకార్యక్రమంలో రవీందర్ రెడ్డి మిత్ర బృందం పాల్గొని కూరగాయలను సేకరించి తరలించారు.

గృహ నిర్మాణ పనులలో వేగం పెరగాలి

- జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం గృహ నిర్మాణాల కు సంబంధించి చిత్తూరు కార్పొరేషన్ పరిది లో అనుప్పల్లి వద్ద జరుగుతున్న భూ సేకరణ గృహ నిర్మాణ పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలిం చారు.చిత్తూరు నగరంలో వివిధ ప్రాంతాలకు సంబంధించిన గృహ లబ్ధిదారులకు అనుప్పల్లి వద్ద ఇప్పటివరకు సుమారు 4000 మందికి ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగింది. పలువురికి గృహ నిర్మాణాల కోసం స్థలాలు కావాలని భారీ ఎత్తున దరఖాస్తులు రావడంతో జిల్లా యంత్రాంగం భూసేకరణ చేయాలని నిర్ణయించింది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ ఆర్డిఓ రేణుక, తహసీల్దార్ పార్వతి ఇతర అధికారుల తో కలిసి భూ సేకరణ చేసిన ప్రాంతాన్ని పరిశీలించారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరు లోపల పూర్తిగా స్థలాన్ని గృహ నిర్మాణాలకు అనువుగా ఏర్పాటు చేయాలని ఈ పనులను వేగవంతం చేసిపూర్తి చేయాలనన్నా రు.ప్లాట్స్ మార్కింగ్ పూర్తికావాలని ఆవెంటనేలబ్ధిదారులకు అందించి గృహ నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలనన్నారు. ఈ పనుల ను సచివా లయ, హౌసింగ్ సిబ్బంది,రెవెన్యూ అధికారులు సమ న్వయం తో గృహ నిర్మాణాలకు సంబం ధించిన లబ్దిదారుల కు ప్లాట్లను కేటా యింపు లో చేపట్టా ల్సిన చర్యల గురిం చి వివరించారు.

అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలి

విశాలాంధ్ర తిరుపతి క్రైమ్ : సమాజంలో జరుగుతున్న అవినీతి, అన్యాయాలు అరికట్టి అవినీతి రహిత సమాజమే లక్ష్యంగా నిరంతరం కృషి చేయాలని మీర్ టీవీ చైర్మన్ షేక్ సయ్యద్ మీర్ తెలిపారు. శుక్రవారం ఓ ప్రైవేటు హోటల్లో మీర్ టీవీ ఆధ్వర్యంలో అవినీతి నిరోధం అనే అంశంపై సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సంక్షేమ పాలనతో పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ .జగన్మోహన్ రెడ్డి అవినీతి నిర్మూల కోసం పటిష్ట చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్ టీవీ ప్రతినిధులు పాల్గొన్నారు.

40 లక్షలతో గ్రామ సచివాలయ భవనమును ప్రారంభించిన ఎమ్మెల్యే

పలమనేరు - విశాలాంధ్ర : రూరల్ మండలంలోని మొరం పంచాయతీకి సంబంధించి నూతనంగా రూ.40లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనమును రూ.21 లక్షల,80 వేలతో నిర్మించిన వైయస్సార్ రైతు భరోసా కేంద్ర భవనమును రూ.15 లక్షల 75 వేలతో నిర్మించిన జగనన్న పాల వెల్లువ మహిళ డైరీ సహకార సంఘం భవనమును రూ.17 లక్షలతో నిర్మించిన వైస్సార్ ఆరోగ్య కేంద్ర భవనాలను శుక్రవారం అట్టహాసంగా పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటేగౌడ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పింఛన్ కావాలన్నా.. రేషన్ కార్డు కావాలన్నా.. ఇంటి పట్టాలు కావాలన్నా.. తాగునీటి సరఫరా సమస్య ఉన్నా.. సివిల్ పనులకు సంబంధించిన పనులు ఉన్నా.. వైద్యంకానీ.. ఆరోగ్యంకానీ.. రెవిన్యూ కానీ.. భూముల సర్వేకానీ.. శిశు సంక్షేమంకానీ.. డెయిరీ కానీ పౌల్ట్రీరు రంగాల సేవలు కానీ.. ఇలాంటివెన్నో గ్రామ సచివాలయాల్లో అర్జీ పెట్టుకున్న 72 గంటలోనే సమస్యను పరిష్కరి స్తారన్నారు.అవినీతికి కానీ వివక్షతకు కానీ తావు ఇవ్వకూడదని పరిపాలన అన్నది ప్రజలకు చేరువ కావాలన్న ప్రధాన ఉద్దేశంతో దేశంలో ఇప్పటి వరకు ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ వార్డు సచివాలయాల వ్యవస్థను తెచ్చిన సీఎం వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఈ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి మల్లికా రంగనాథం, రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు,వైస్ ఎంపీపీ జయశ్రీ,సర్పంచుల సంఘం అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ గజేంద్ర,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

పలమనేరు - విశాలాంధ్ర: రూరల్ మండలంలోని నక్కపల్లి గ్రామంలో శ్రీ బోయకొండ గంగమ్మ దేవాలయ కుంభాభిషేకం ప్రారంభోత్సవం కార్యక్ర మంలో పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ్ పాల్గొని ఆలయ దైవదర్శనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంటఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి మల్లికా రంగనాథం, రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు, వైస్ ఎంపీపీ జయశ్రీ, వైస్ ఎంపీపీ గజేంద్ర,సర్పంచుల సంఘం అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, కూర్మాయి సర్పంచ్ జగన్మోహన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

80 కోట్లతో కాణిపాకం దేవస్థానం అభివృద్ధి పనులు దశలవారీగా ప్రారంభిస్తాం

- చైర్మన్ మోహన్ రెడ్డి, ఈవో వెంకటేశు

విశాలాంధ్ర ఐరాల: స్వయంభు వరసిద్ది వినాయక స్వామి దేవస్థానం శుక్రవారం కార్యనిర్వహణ అధికారి కార్యాలయం మీటింగ్ హాల్ నందు ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి మరియు ఈవో వెంకటేశు అధ్యక్షతన జరిగింది. ప్రవేశం నందు వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై పాలక మండలి మరియు అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్, ఈవో మాట్లాడుతూ అన్నదానం, క్యూ కాంప్లెక్స్, బస్టాండు వంద గదుల వెనక నది ఒడ్డున ప్రహరీ గోడ అనేక అభివృద్ధి పనులు 80 కోట్లతో , కొత్త చైర్మన్ సమావేశం కార్యాలయము దశలవారీగా నిర్మిస్తామని అన్నారు. ఈవో మాట్లాడుతూ 2022 డిసెంబర్ నెల ఆఖరికి ఆదాయ వ్యయం లు సంబంధించి బంగారం 17 కేజీల 680 గ్రాముల 800 మిల్లీ గ్రాములు, వెండి 1201 కేజీ, 78 గ్రాముల 38 మిల్లీ గ్రాములు, వివిధ బ్యాంకులలో ఫిక్స్ డిపాజిట్లు 104 కోట్ల 87 లక్షల 5700 రూపాయలు, సేవింగ్ బ్యాంక్ అకౌంట్లో 18 కోట్ల, 68 లక్షల 39 వేల 17రూపాయల 81 పైసలు, గో సంరక్షణకు సంబంధించి 21,3,601 రూపాయిలు, వసతి గృహాలు సంబంధించి 96,27,402 రూపాయలు, నిత్య అన్నదానం గురించి సంబంధించి రెండు కోట్ల 93 లక్షల 4270 రూపాయలు ఉన్నట్లు తెలిపారు. అలాగే అన్నదానం లో ఎక్కువమంది భక్తులు భోజనం చేసే అందుకు వీలుగా అన్నదానం మిద్ది పైన టేబుళ్లు ఏర్పాటు చేశామని, మాస్టర్ ప్లాన్ అప్రూవల్ కోసం, భక్తులకు మెరుగైన సేవలు అందించడానికి తదితర అంశాలపై అభివృద్ధి

కార్య కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు నరసింహులు శెట్టి, మారుతీశ్వరరావు, ప్రతిమ, రామసుబ్బమ్మ, సోమశేఖర్ గురుకుల్, ఈ ఈ వెంకటనారాయణ, ఏ ఈ ఓ లు ఎస్ వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి, హరి మాధవరెడ్డి, హేమమాలిని, పర్యవేక్షకులు శ్రీధర్ బాబు, ఉ మేష్,శివ ప్రసాద్, కోదండపాణి, బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాల నందు మాస్టర్ చెఫ్ కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట పట్టణం బి.ఎం.ఆర్.లేఔట్ నందు ఉన్న నారాయణ పాఠశాలనందు శుక్రవారం మాస్టర్ చెఫ్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు వారి ఇంటివద్ద భారతదేశంలో లభించే రకరకాల ఆహార పదార్థాలను తయారు చేయించుకుని తీసుకుని వచ్చారు.శాఖాహారం, మాంసాహారంవంటకాలను వందల కొలది ఈప్రదర్శన నందు ఉంచారు. విద్యార్థులుదేశించి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ మాస్టర్ చెఫ్ కార్యక్రమం నందు పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాల వలన మానసిక వికాసం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. భారతదేశం నాలుగు వైపుల ఉన్న వివిధ ప్రాంతాల ప్రజలు భుజించే ఆహారపదార్థాలు అన్ని, ఒకచోటుకు చేర్చిన ఘనత ఈపాఠశాల ఉపాధ్యాయులకు,విద్యార్థులకు,వారితల్లిదండ్రులకు దక్కుతుందన్నారు .పౌష్టిక ఆహారం, ఆహారపు అలవాట్లు తదితర విషయాలు చిన్నవయసులోనే, విద్యార్థులకు నారాయణ పాఠశాల యాజమాన్యం ఇటువంటి కార్యక్రమాల ద్వారా తెలియజేయడం అభినందించవలసిన విషయమని ఆయన అన్నారు. ఈకార్యక్రమం సమన్వయకర్తగా ప్రిస్కిల్లా వ్యవహరించారు. నారాయణ పాఠశాల ఏజీఎం గురవయ్య, క్లస్టర్ ప్రిన్సిపాల్ నూర్ రియాజ్, నాయుడుపేట నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున,వైస్ ప్రిన్సిపాల్ షాహినా,ఏ.వొ. ఖాన్ భాష,విద్యార్థుల తల్లిదండ్రులు ఈకార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

పేటలో ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సులూరుపేట లోని అలవల కళ్యాణ్ మండపం నందు శుక్రవారం శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలను భీమన్న శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు జిల్లా కాపు నాయకులు శ్రీహరి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూళ్లూరుపేటలో శ్రీకృష్ణదేవరాయలు జయ ంతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఈ కార్యక్రమానికి ముందుండి దిగ్విజయం చేసిన శ్రీధర్ రావును ఘనంగా శాలువా పూల మాల లతో సత్కరించారు కాపులకు కూడా ప్రభుత్వం 5% రిజర్వేషన్ కల్పించాలని ఆయన కోరారు మన దేశాన్ని పరిపాలి ంచిన రాజులలో శ్రీకృష్ణదేవరాయలు పరిపాలి ంచిన విధంగా ఏ రాజు పరిపాలించలేదని శ్రీకృష్ణదేవరాయల గురించి ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయలు సేవా సమితి సభ్యులు ఆకుతోట రమేష్ ,కొండలరావు దూబిశెట్టి శ్రీహరి , సుంకర ప్రతిమ, మార్కం దేయులు, శాంతికుమారి, రాజేషు, పి. వినోద్, నీలిమ ,తదితరులు పాల్గొన్నారు.

చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఘన సత్కారం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలంలోని దుర్గ సముద్రంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి వైసిపి నాయకులు శంకరానంద రెడ్డి,సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, జ్యోతి రెడ్డి, నాగి రెడ్డి గజమాలతో సత్కరించి ఘనస్వాగతం పలికారు.అనంతరం ప్రజల నుండి వినతులు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి వాలంటీర్లు, అధికారులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ పెరటి కోళ్లు పెంపకం

గ్రామీణ మహిళలకు మెరుగైన ఉపాధి

పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ మోహిత్ రెడ్డి

తిరుపతి రూరల్ మండలంలో 136 యూనిట్లు పంపిణీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : గ్రామీణ మహిళల ఉపాధికి వైఎస్సార్ పెరటి కోళ్ల పెంపకం దోహదం చేస్తుందని తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ మోహిత్ రెడ్డి వైఎస్సార్ పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన పథకాలను అమలు చేయడంలో సీఎం జగన్ కు ఎవరు సాటిరారని తెలిపారు. మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధిస్తేనే ఆ కుటుంబం, తద్వారా గ్రామం అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. గ్రామీణ మహిళలు పెరటి కోళ్ల పెంపకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి రూరల్ మండలం మొత్తానికి 136 యూనిట్లు పెరటి కోళ్ల పంపిణీకి అధికారులు శ్రీకారం చుట్టారు. ఒక్కో యూనిట్ కు 11 చొప్పున 1,496 పెరటి కోళ్లు మహిళలకు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, ఎంపిడిఓ వెంకట నారాయణ, ఏపీవో లు పరశురామ్ రెడ్డి, గురునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిరణ్ కు ఉత్తమ వీఆర్వో పురస్కారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం నారాయణపురం వీఆర్వో కిరణ్ కు ఉత్తమ ఉద్యోగి పురస్కారం లభించింది. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తిరుపతిలో గురువారం జరిగిన వేడుకల్లో కలెక్టరు వెంకట్రమణారెడ్డి చేతుల మీదుగా కిరణ్ ఈ పురస్కారం, ప్రశంసాపత్రం అందుకున్నారు. శ్రీకాళహస్తి మండలం నారాయణ పురం రెవిన్యూ పరిధిలో ప్రజలకు రెవిన్యూ శాఖ తరపున మెరుగైన సేవలు అందించినందుకు కిరణ్ ను ఉత్తమ వీఆర్వోగా ఎంపిక చేసి ఈ పురస్కారం అందజేశారు. ఉత్తమ వీఆర్వో పురస్కారం అందుకున్న కిరణ్ ను సహచర ఉద్యోగులతో పాటు పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియచేశారు.

టెంపో ఢీకొని రెండు గేదెలు మృతి

విశాలాంధ్ర - తొట్టంబేడు: తొట్టంబేడు మండలం పొయ్య కొత్తూరు సమీపంలో పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు గేదెలు మృతి చెందాయి. పొయ్య కొత్తూరుకు చెందిన చౌడయ్య తన గేదెలను మేపుకుని మధ్యాహ్నం 1.30గంటల ప్రాంతంలో ఇంటికి వెళుతుండగా నాయుడుపేట వైపు వెళుతున్న ఓ టెంపో వాహనం వేగంగా వచ్చి ఢీ కొంది. ఈ ఘటనలో చౌడయ్యకు చెందిన రెండు గేదెలు అక్కడకక్కడే మృతి చెందాయి. మరో గేదె ఈ ఘటనలో గాయపడింది. మృతి చెందిన గేదెల విలువ రూ. 75వేలు ఉంటుందని బాధితుడు చౌడయ్య తెలిపారు.

చేన్నేరి గ్రామం వద్ద యదేచ్ఛగా గ్రావెల్ అక్రమ తరలింపు

- ప్రేక్షక పాత్ర వహిస్తున్న రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం దాసుకుప్పం పంచాయతీ పరిధిలోని చేన్నేరి గ్రామానికి సరిహద్దున గ్రావెల్ అక్రమంగా తరలిపోతోంది.ఎలాంటి అనుమతులు లేకుండా అధికారుల కళ్ళు కప్పి కొందరు మట్టి దొంగలు అక్రమంగా గ్రావెల్ మట్టిని తరలిస్తున్నట్లు గ్రామస్తులు పలువురు ఆరోపించారు. తమిళనాడు ఊతుకోట చెరువుకు సమీపంలో ఆంధ్ర సరిహద్దులో సర్వే నంబర్లు 75,76 భూముల్లో గ్రావెల్ తవ్వకాలు విచ్చలవిడిగా కొనసాగుతుండడం విమర్శలకు దారి తీస్తోంది.ప్రధానంగా సత్యవేడు ఊతుకోట మార్గంలో చెన్నేరీ గ్రామం వద్ద ఇటీవల వెలసిన లే అవుట్ల యజమానులు కొందరు గ్రావెల్ తవ్వకాలను జరుపు తున్న ట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ప్రోక్లైన్లు ద్వారా గ్రావెల్ తవ్వి ట్రిప్పర్లు ద్వారా పెద్ద ఎత్తున తమిళనాడుకు తరలిం చబోతున్నారు.తమిళనాడుకు సరిహద్దున సత్యవేడు ప్రాంతం ఉండడం వల్ల ఇక్కడ గ్రావెల్ తవ్వకాలు ఇటీవల అధికమ య్యాయి.ఈ నేపథ్యంలో కొందరు జిల్లా మైన్స్ శాఖ నుంచి అనుమతులతో కొందరు గ్రావెల్ను తరలిస్తుండగా దీని చాటున కొందరు మట్టి దొంగలు ఎలాంటి అనుమతులు లేకుండా గ్రావెల్ తవ్వకాలు చేపట్టడం విమర్శలకు దారితీస్తోంది.ఈ నేపథ్యంలో చెన్నేరి గ్రామం వద్ద తమిళనాడు ఊతుకోట చెరువుకు సమీపంలో ఆంధ్ర భూముల్లో గ్రావెల్ తవ్వకాలు చేపట్టి విచ్చలవిడిగా ట్రిప్పర్లు ద్వారా తరలిస్తున్నారు.గ్రావెల్ అక్రమ తవ్వకాలపై సంబంధిత వీఆర్వో శేఖర్ను వివరణ కోరగా ఎలాంటి అనుమతులు లేవన్నా రు. ఇప్పటికైనా దీనిపై సత్యవేడు మండల రెవెన్యూ అధికారులు స్పందించి చెన్నేరి వద్ద అక్రమంగా కొనసాగుతున్న గ్రావెల్ తవ్వకాలు,తరలింపును నిర్మూలించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

తపాలా ఖాతాలు తెరిపించడానికి ప్రత్యేక డ్రైవ్

- సత్యవేడు తంతి తపాలా అధికారి సోమనాదం

విశాలాంధ్ర- సత్యవేడు:పలు రకాల తపాలా ఖాతాలను తెరిపించడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సత్యవేడు తంతి తపాలా అధికారి సోమనాదం చెప్పారు.శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒక కోటి తపాలా ఖాతాలను తెరిపించాలని ఉద్దేశంతో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని తపాలా శాఖ ఉన్నతాధికారులు చేపట్టడం జరిగిందన్నారు.ఇందులో భాగంగానే తిరుపతి పోస్ట్మాస్టర్ జనరల్ ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి ఐపిఓ మణికంఠన్ పర్యవేక్షణలో స్థానిక తపాల శాఖ సిబ్బంది సహకారంతో ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం అయిందని ఆయన వివరించారు.ఈ నేపథ్యంలోనే పోస్టల్ పేమెంటు ఖాతా,ఎస్బి,ఆర్డి,పిపి ఎఫ్, ఎస్ఎస్ఎ,టిడి,ఎంఐఎస్,ఎస్సీఎస్ఎస్ తదితర తపాలా ఖాతాలను తెరిపించడానికి క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామన్నారు.తపాలా శాఖలో ఖాతాలను తెరవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. సత్యవేడు తంతి తపాలా శాఖకు ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఈ నేపథ్యంలో కేవలం పట్టణ పరిధిలో గాక గ్రామీణ ప్రాంతాల్లో ఆయా ఉప తంతి తపాలా శాఖ పోస్టర్ సిబ్బంది కూడా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఖాతాలను తెరిపించాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు.దీనిపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు కూడా ఉంటుందన్నారు. పోస్టర్ శాఖలో ఖాతాలను తెరవడానికి ప్రజలు ముందుకు రావాలని ఆయన కోరారు.

హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- తిరుపతి: తిరుపతిలో ఈనెల 29, 30, 31, తారీకుల్లో జరుగుతున్న అమాలి కార్మికుల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కుమార్ రెడ్డి తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోఏఐటియుసి జిల్లా కార్యధర్శి రాధాకృష్ణ మహాసభ ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి ఎం డి రవి చంద్రగిరి నియోజకవర్గ ఏఐటీయుసీ కార్యదర్శి ఎం చంద్రశేఖర్ రెడ్డి అమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ నాయుడు నగర అధ్యక్షుడు నాగరాజు వీధి విక్రయదారుల సంఘం రాష్ట్ర నాయకులు సర్దార్ శివ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీ రాములు టాక్సీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏపీ బాల ఏపీ బాల ఏఐటియుసి శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యధర్శి మణి అమాలి వర్కర్స్ యూనియన్ పట్టణ కమిటీ సభ్యులుపాల్గొన్నారు.

జరీనా బేగంకు ఉత్తమ తహసీల్దారు పురస్కారం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి తహసీల్దారు జరీనా బేగంకు ఉత్తమ తహసీల్దారు పురస్కారం లభించింది. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తిరుపతిలో గురువారం జరిగిన వేడుకల్లో కలెక్టరు వెంకట్రమణారెడ్డి చేతుల మీదుగా జరీనా బేగం ఈ పురస్కారం, ప్రశంసాపత్రం అందుకున్నారు. శ్రీకాళహస్తి మండల ప్రజలకు రెవిన్యూ శాఖ తరపున మెరుగైన సేవలు అందించినందుకు జరీనా బేగంను ఉత్తమ తహసీల్దారుగా ఎంపిక చేసి ఈ పురస్కారం అందజేశారు. ఉత్తమ తహసీల్దారు అవార్డు అందుకున్న జరీనా బేగంను సహచర ఉద్యోగులతో పాటు పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియచేశారు.

క్రికెట్ కప్పు సాధించిన రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : పట్టణంలోని మున్సిపల్ రెవిన్యూ అధికారులు గత మూడు రోజులుగా క్రికెట్ క్రీడా సంబరాలు చేపట్టారు. ఇందులో భాగంగా అత్యధిక పాయింట్లు రెవెన్యూ అధికారులు సాధించడం జరిగిందని దీంతో శుక్రవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ బాలాజీ నాయక్ చేతుల మీదుగా రెవెన్యూ సిబ్బందికి కప్పుతో పాటు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో సత్వర సమస్యల పరిష్కారం చేపడుతూ క్రీడల్లో కూడా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ నాయక్ తో పాటు రెవెన్యూ విఆర్వోల సంఘం నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహించడం శ్రీకాళహస్తికి గర్వకారణం : డాక్టర్ చంద్రప్ప

విక్రమ్ స్పోర్ట్స్ అకాడమీచే డాక్టర్ చంద్రప్పకు ఘన సత్కారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జాతీయస్థాయిలో టెన్నిస్ టోర్నమెంట్ను నిర్వహించడం శ్రీకాళహస్తి పట్టణానికి గర్వకారణమని బిజెపి నాయకులు డాక్టర్ చంద్రప్ప అన్నారు. విక్రమ్ స్పోర్ట్స్ అకాడమీ వారు డాక్టర్ చంద్రప్పను ఘనంగా సత్కరించారు. విక్రమ్ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా టెన్నిస్ టోర్నమెంట్ కు భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రప్ప విచ్చేశారు. ఈయనకు విక్రమ్ స్పోర్ట్స్ అకాడమీ డాక్టర్ చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా తమ సభ్యులతో కలిసి స్వాగతం పలికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి శాలువతో సత్కరించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ జాతీయస్థాయిలో టెన్నిస్ టోర్నమెంట్ను నిర్వహించడం శ్రీకాళహస్తి పట్టణానికి గర్వకారణమని, 35 సంవత్సరముల నుండి 70 సంవత్సరాలు పైబడిన వారు ఈ టెన్నిస్ పోటీలలో పాల్గొనడం విశేషమని, క్రీడల వలన దేహదారుఢ్యం, ఆరోగ్యం, మనోవికాసం, ఐక్య మత్యము, దేశ సమగ్రత పెంపొందించబడుతుందని స్వతహాగా వాలీబాల్ క్రీడాకారుడైన డాక్టర్ చంద్రప్ప అన్నారు. జాతీయస్థాయిలో టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కార్యనిర్వాహకులు మోహన్ రావు, రిటైర్డ్ జడ్జి రామకృష్ణ, డి.ఎస్.ఎన్ రాజు, రిటైర్డ్ ప్రిన్సిపల్ దశరద తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లయ్ కూలి రేట్లు పెంపు జిఓ వెంటనే విడుదల చేయాలి : హమాలీ వర్కర్స్ వినూతన నిరసన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి ::రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లయ్ కూలి రేట్ల పెంపు జిఓ ను వెంటనే విడుదల చేయాలని హమాలీ వర్కర్స్ వినూత్న నిరసన చేపట్టారు. శ్రీకాళహస్తి హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఐఎంఎల్ పాయింట్ ముందు కాళీ గిన్నెలతో వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెంచిన కూలిరేట్లకు సంబంధించిన జీ ఓ ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడంలో కాలయాపన చేయడం సమంజసం కాదన్నారు. ఈరోజు నుండి దశలవారి ఆందోళనలకు పునుకు%శీ% టామన్నారు. ఈ కార్యక్రమంలో జనమాల గురవయ్య, అయ్యప్ప, గిరి, రుక్కు, బాబురాజ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

బస్సు యాత్రను జయప్రదం చేయండి

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి పిలుపు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ కిప్రత్యేక హెూదావిభజన హామీలు అమలకై జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయండని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర సందర్భంగా శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణంలో స్థానిక స్కిట్ కళాశాలలో కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా విభజన హామీలు కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని, విశాఖపట్నం ను రైల్వే జోన్ గా ప్రకటించాలని, రాయలసీమ ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని, నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి డిమాండ్ చేశారు. ఈ బస్సు యాత్ర హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకు కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి జనమాల గురవయ్య,శ్రీకాళహస్తి నియోజకవర్గం యువజన సంఘం కార్యదర్శి తొండు మల్లికార్జున్, పట్టణ కార్యదర్శులు గోపి, ప్రజానాట్యమండలి కార్యదర్శి గురవయ్య, ఏ ఐఎస్ఎఫ్ నాయకులు సురేష్, చందు, రమేష్, పిడిఎస్యు నాయకులు జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్లకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలి

- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్ డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి: ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న ఇళ్లకు ఐదు లక్షల రూపాయలు పెంచి ఇవ్వాలని తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని బి ఎన్ కండ్రిక మండల కేంద్రంలో పోరు బాట గోడపత్రికలను ఆవిష్కరించే కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంబాకం చిన్ని రాజ్ డిమాండ్ చేశారు జగనన్న ఇళ్లకు ప్రభుత్వం ఇస్తున్న 1,80,000 తో పేద ప్రజల ఇల్లు నిర్మించలేక అప్పుల పాలై తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఎస్టిమేషన్కు ఆచరణలో జరుగుతున్నటువంటి విషయాలు మనం ఒకసారి చూస్తే ప్రభుత్వం ఇస్తున్న సిమెంట్ 90 బస్తాలతో ఇల్లు పూర్తికాక 270 బస్తాలు అవుతున్నది అలాగే నాలుగు ట్రిప్పులు ఇసుకతో చాలక ఎనిమిది లోడ్ లిస్ట్ కి అవసరమవుతుంది ఇంటి స్లాబ్ కు ప్రభుత్వం ఇస్తున్నటువంటి 220 కేజీలు చాలక ఒక టన్ ఇనుము అవసరమవుతున్నది రెండు రోడ్లు ఇటుకలు ప్రభుత్వమే ఎస్టిమేషన్ కా గా నాలుగలోడ్లు ఇటుకలు అవుతున్నాయి ఈ విధంగా ప్రభుత్వం అంచనాలకు ఆచరణకు ఎంతో వ్యత్యాసం ఉందని చిన్ని రాజా ఆరోపించారు రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఎస్టిమేషన్లు ప్రభుత్వ మార్పు చేసి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అలాగే మునిసిపాలిటీ ఇతర పట్టణ ప్రాంతాల్లో ప్రజల దగ్గర డబ్బులు డిపాజిట్లు చేసుకుని గత ప్రభుత్వం కట్టినటువంటి టిట్కో ఇళ్లను సత్వరం పూర్తిచేసి ప్రజలకు అందజేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం నిర్వహిస్తా ఉందని ఆయన తెలిపారు ఇందులో భాగంగా ఫిబ్రవరి 6వ తేదీన తిరుపతి జిల్లా కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా పోరాట కార్యక్రమం జరుగుతుందని ఇందులో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ గారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వారికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు పాల్గొంటారని ఆయన తెలిపారు కావున జగనన్న ఇళ్ల లబ్ధిదారులు తమ ఆధార్ కార్డు అర్జీతో పై కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈరోజు బుచ్చినాయుడు కండ్రిగ మండల కేంద్రంలో జరిగిన పోరుబాట గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ధర్మయ్య సహాయ కార్యదర్శి చింత రవి సిపిఐ నాయకులు పీటర్ కృష్ణయ్య చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ గారికి ఎస్టీయూ ఘన సన్మానం.

విశాలాంధ్ర-తిరుపతి :74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా బెస్ట్ ఎంఈఓ అవార్డు అందుకున్న వెంకటగిరి మండల విద్యాశాఖాధికారి శ్రీ వెంకటేశ్వర్లు గారిని తిరుపతి జిల్లా ఎస్టీయూ అధ్యక్షులు తాళ్లూరు శ్రీనివాసులు గారి ఆధ్వర్యంలో వెంకటగిరి ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ వెంకటగిరి బాలాయపల్లి మరియు డక్కిలి మండలాలలో వెంకటేశ్వర్లు గారు అందించిన సేవలు మరువలేనివి అని,భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి అవార్డు కూడా అందుకుకోవాలని, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు ఇంకా వేగంగా పరిష్కరించాలని కోరారు. అవార్డు గ్రహీత వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ వెంకటగిరి పంచాయతీ సమితి ఉన్నప్పుడు గానీ మండల పరిషత్ ఏర్పడిన తర్వాత గాని వెంకటగిరి ప్రాంతానికి బెస్ట్ ఎంఈఓ అవార్డు రావడం ఇదే తొలిసారి పైపెచ్చు తనకు ఒకేసారి డివిజన్ స్థాయి మరియు జిల్లాస్థాయిలో అవార్డు రావడం పట్ల ఆనందంగా ఉందని అంతకంటే మీరందరూ చేసిన ఈ సన్మానం జీవితకాలం గుర్తుంచుకుంటానని విద్యారంగానికి తన సేవలు మరింతగా అందించడానికి కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొండూరు రమేష్ బాబు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి రత్నయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, జిల్లా మైనార్టీ కన్వీనర్ మహమ్మద్ మీర్జా గయాజుద్దీన్, గూడూరు డివిజన్ కన్వీనర్ చీమల చెంచు రత్నయ్య, నాయకులు సుబ్రమణ్యం, మస్తాన్, వైఎస్సే,శ్రీనివాసులు, సర్వేశ్వరరావు, వజ్రాల సురేష్,శివ కుమార్, ఉమ్మడి రమేష్, సాంబశివరావు,తలకాయల.రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పర్యటనకు విశేష స్పందన

వికలాంగుడికి వీల్ చైర్ వితరణ - దాతృత్వం చాటుకున్న ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

దుర్గ సముద్రంలో.. గడప గడపకు మన ప్రభుత్వం..

విశాలాంధ్ర-తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం దుర్గ సముద్రం పంచాయతీలో ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.శుక్రవారం పంచాయతీలో ఇంటింటికి పర్యటించిన మోహిత్ రెడ్డికి సర్పంచ్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. వడ్డిపల్లి నుంచి ప్రారంభమైన మోహిత్ మహా పాదయాత్ర అచ్చెన ఇళ్లు, హరిజనవాడ, దాసరిమిట్ట, దుర్గసముద్రం మీదుగా అడపారెడ్డి పల్లి వరకు కొనసాగింది. ప్రతి గ్రామంలో ప్రజలు ఎంపీపీ కి అపూర్వ స్వాగతం పలికారు. యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పంచాయతీలోని ఇంటింటికీ వెళ్లిన మోహిత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. లబ్ధిదారులకు అర్హత పత్రాలు అందజేశారు. సమస్యలు ఏవైనా ఉన్నాయా అంటూ ప్రజలను ఆరా తీస్తూ.. వినతులను స్వీకరించారు. వినతులపై అప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేశారు. వడ్డిపల్లి కి చెందిన స్వయం సహాయక సంఘ మహిళలు తాము సమావేశం నిర్వహించుకునేందుకు సమావేశ మందిరం మంజూరు చేయాలని ఎంపీపీ ని కోరారు. అందుకు ఎంపీపీ మాట్లాడుతూ.. మీరు సర్పంచ్ కంటే పవర్ ఫుల్ అంటూ చమత్కరించారు. తప్పక సమావేశ మందిర నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

రూ.8 కోట్లతో అభివృద్ధి పనులు: పంచాయతీలో దాదాపు రూ.8 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎంపీపీ మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటి వరకు గ్రావెల్ రోడ్డులు, సచివాలయం, అర్బీకే, సమావేశ మందిరం, రచ్చబండ, భూగర్భ డ్రైనేజ్, అంతిమ సంస్కారాలకు అవసంొమైన మూడు షెడ్లు, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు. అంతే కాకుండా పలు అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నట్లు వివరించారు. తిరుపతి రూరల్ మండల పరిధిలో అత్యధిక నిధులతో దుర్గ సముద్రం పంచాయతీలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. మరింత అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సంపూర్ణ సహకారం అందిస్తారన్నారు. తన మెరుగైన సంక్షేమ పాలనతో ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న మహా నాయకుడు సీఎం జగన్ అని, ఆయన అడుగు జాడల్లో నడుస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి గొప్ప నాయకుడని కొనియాడారు.

దాతృత్వాన్ని చాటుకున్న మోహిత్ రెడ్డి: ఎంపీపీ మోహిత్ రెడ్డి దాతృత్వాన్ని చాటుకున్నారు. వడ్డిపల్లికి చెందిన సురేష్ కు అనారోగ్య కారణంగా కాళ్ళు, చేతులు దెబ్బతిన్న నడవలేని నిస్సహాయ స్థితి కి చేరుకున్నారు. గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాధితుడు తన ఇబ్బందిని ఎంపీపీ కి వివరించాడు. స్పందించిన ఎంపీపీ వెంటనే తన సొంత నిధులతో వీల్ చైర్ తెప్పించి అందజేశారు. ఎంపీపీ దయాగుణం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వీల్ చైర్ అందుకున్న బాధితుడు కంటితడి పెట్టుకుని కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, ఉప సర్పంచ్ చిరంజీవి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ శంకర్ రెడ్డి,పార్టీ శ్రేణులు, ఇతర నాయకులు ప్రసాద్ రెడ్డి, చంద్రావతి, మునిరెడ్డి, నాదముని రెడ్డి, నాగిరెడ్డి, జ్యోతినాథ్ రెడ్డి, రమేష్ రెడ్డి, జయకుమార్ యాదవ్, దేశి రెడ్డి, శ్రీనివాసులు, బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.